

## ప్రజావాణికి వినతుల వెల్లువ

**టీ మీడియా,నవంబర్ 8,హైదరాబాద్:**
మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 471 దరఖాస్తులు అందాయి. బీసీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 156, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 87, విద్యుత్ శాఖ కు సంబంధించి 75, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 50 ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 04, ఇతర శాఖలకు సంబంధించి 99 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం....

## ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క



**టీ మీడియా,నవంబర్ 8,ఖమ్మం/చింతకాని:**తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖల మంత్రి వర్యులు భట్టివిక్రమార్కమల్లుఅన్నారు.శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చింతకాని మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులు సుమారు 22 కోట్ల 10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం, ఆఫీస్, స్టోర్ రూం భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. ముందుగా చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో నాగిలిగొండ నుండి కొండవనమాల వరకు రూ. 4 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, నాగిలిగొండ నుండి గొల్లెనపాడు వరకు రూ. 7 కోట్ల 10 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం, ఆఫీస్, స్టోర్ రూం భవనాన్ని ప్రారంభోత్సవం చేసారు. అలాగే జగన్నాధపురం లో వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి రేపల్లేవాడ వరకు ఒక కోటి రూపాయలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి జగన్నాధపురం వరకు ఒక కోటి రూపాయలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు, పందిళ్లపల్లిలో పందిళ్లపల్లి నుండి మత్కే పల్లి వరకు 8 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,లి అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు వెళున్నామని, ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.రాష్ట్రంలోని ప్రజల కోసం ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, చాలా రోజుల తర్వాత పేద విద్యార్థుల గురించి ఆలోచించి కాస్మోటిక్, మెస్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. ప్రతి నిమిషం చాలా విలువైందని, ఒక నిమిషం కూడా వృధా చేయకుండా ఉరుకులు,పరుగులతో ప్రజల సంక్షేమం కోసంపనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్ గౌడ్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, ఆర్ డబ్ల్యూ.ఎస్. అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల కోసం శ్రమించిన మాజీమంత్రి

**టీ మీడియా, నవంబర్ 8, వనపర్తి బ్యూరో :**
మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కృషితో అత్యంత సుదరంగా రూపు దిద్దుకుంటున్న జిల్లా బంజారా సేవా సంఘం భవనం పనులు పరిశీలించిన మాజీ జిల్లా గిరిజన సేవా సమితి అధ్యక్షులు జాత్ర్ నాయక్, మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్. మాజీమంత్రి నిరంజన్ రెడ్డి జిల్లా గిరిజనుల కోసం ఎంతో శ్రమించి రాజాపేట శివారులో అత్యంత విలువైన భూమి 30 గుంటలు కేటాయించి జిల్లా గిరిజన భవనం రాష్ట్రములోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఉండాలని అప్పటి ముఖ్యమంత్రి కె.సి.ఆర్ ని ఓప్పించి ఒక కోటి ఇరువై లక్షల రూపాయలు మంజూరు చేయించి సహకరించారని అందుకు గిరిజన జాతి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని జాత్రు నాయక్ అన్నారు. నిరంజన్ రెడ్డి తన హయాములో జరిగిన అభివృద్ధి పనులు ఎక్కడనిలిచి పోకూడదని ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేసి జిల్లా గిరిజన భవనం సంత్ సేవాలాల్ జయంతి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని నిరంజన్ రెడ్డి అధికారులను కోరారని జాత్ర్ నాయక్ వివరించారు.శుక్రవారంనిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్ తో కలిసి ఆయన గిరిజన భవనం పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు.



## ఆర్కె ఎన్టీలో ఏజెంట్‌కి ఘన సన్మానం

**టీ మీడియా, నవంబర్ 8, మంచిర్యాల బ్యూరో :**
శ్రీరాంపూర్ ఏరియా ఆర్కె 7 గ్రూప్ ఏజెంట్ రాముడు అర్ జి 2 ఏరియా ఎస్ ఓ టు జి ఏం గా పదోన్నతి పై వెళ్ళుతున సందర్భంగా వారిని ఆర్కె ఎన్ టి మైన్ ఐ ఎం టి యు సి యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఐ ఎం టీ యు సియూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తిరుపతి రెడ్డి, ఆర్ కె ఎన్ టి గని ఫిట్ సెక్రెటరీ మహేందర్,యూనియన్ సీనియర్ నాయకులు కర్నాకర్ ,ఏరియా అసిస్టెంట్ సెక్రటరీ ,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ తిరుపతి యూనియన్ నాయకులు ఎలక్ట్రిషన్ రాజనర్స్, సురేష్,గట్టు రాజు అలీ,తిరుపతి బాస్కర్,శ్రీను, నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో పీడీఎస్ బియ్యం పట్టివేత

**టీ మీడియా ,నవంబర్ 8 ,వేల్పూర్ :**



నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్ రైస్‌మిల్లులో భారీగా పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేశారు. స్థానికంగా ఉన్న వజ్ర రైస్‌మిల్లులో పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ జరుగుతుందనే సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. కాగా.. ఇప్పటి వరకు 500 క్వింటాళ్ల పైచిలుకు బియ్యాన్ని గుర్తించారు.మొత్తం 700 క్వింటాళ్లు పైబడి ఉంటుందని సమాచారం. గతంలోనూ ఇదే మిల్లులో రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించగా పెద్దమొత్తంలో పీడీఎస్ బియ్యం పట్టుబడింది. అయినా మిల్లు యజమాని తీరు మార్చుకోలేదు. దర్జాగా పీడీఎస్ రీసైక్లింగ్ నిర్వహించడం గమనార్హం.

## ముఖ్యమంత్రి పటానికి పాలాభిషేకం

**టీ మీడియా, నవంబర్ 8 , ఆత్మకూరు :**



ఆత్మకూరు మండలం బాలకృష్ణ పురం గ్రామంలో గల కేజీబీవీ పాఠశాలలో ఎన్ ఎస్ యు ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు మిస్ చార్జీలు కాస్మెటిక్ ఛార్జీలు పెంపుపై రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రహమతుల్లా, తులసి రాజ్,నల్గొండ శీను కాజా కాంగ్రెస్ మహిళా నాయకురాలు మన్నెమ్మ ఎన్ ఎస్ యు నాయకులు అబ్రోచ్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల మంజూరులో ప్రభుత్వం విఫలం

**టీ మీడియా, నవంబర్ 8 ,ఆత్మకూరు :**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ ఆరోపించారు. శుక్రవారం ఆత్మకూర్ పట్టణంలోని పదో వార్డులో ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి పలువురు వృద్ధులను పరామర్శించారు. పదో వార్డులోని మహబూబ్ పాషా పక్షవాతం తో బాధపడుతుండగా ఆయనను పరామర్శించారు. పెన్షన్ కో అర్హత ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకు పెన్షన్ మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్లు మంజూరు అయితే ఇలాంటి వ్యక్తులకు పెన్షన్లు వస్తాయని అన్నారు. ప్రభుత్వం పాత పెన్షన్లను ప్రతినెల క్రమం తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో త్వరలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేఖర్ యూనిస్ సమీర్ పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి....

## టీటిడి తరహాలో యాదగిరికి ట్రస్ట్

తీసుకురావాలి. గోశాల నిర్వహణకు ఒక ప్రత్యేకవిధానంతీసుకురావాలి. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలి. గతంలో ఉన్నట్టుగానే భక్తులు కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలి. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలి. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి కావాలి.ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణను పూర్తి చేయడానికి వీలుగా నిధుల మంజూరు.వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలు తయారు చేయాలి. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలి.ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, తుమ్మల నాగేశ్వరరావు గారు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, పొన్నం ప్రభాకర్ గారు, సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు ఇతర అధికారులు పాల్గొన్నారు.

Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
రి.నెం. 100/2020
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

టీ మీడియా జర్నలిజం విభాగం
మీరు ఉత్తమ జర్నలిస్ట్‌గా తయారవ్వాలి అనుకొన్నరా....
ఇంకెందుకు వెంటనే సంప్రదించండి
టీ మీడియా జర్నలిజం శిక్షణ కేంద్రం
ఈ సెల్ 8919710365 కి
జర్నలిజం అని మెసేజ్ చేయండి చాలు
నోట్ : ఎటువంటి ఉచిత సేవలు లేవు
◆ సమాచారం సేకరణ
◆ వార్తా రచన
◆ న్యూస్ ఎడిటింగ్
◆ మీడియాలో మార్కెటింగ్
◆ న్యూస్ ఫోటో ఎడిటింగ్
GSTIN:36FDKPS1308P1ZX
T MEDIA టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook